
# అఖండ జ్యోతి

శ్రీనివాస్




కళ్ళల్లో నిండిపోయిన అశ్రువులను తాను చూడకుండా దాచుకోవాలని భర్త పడుతున్న తాపత్రయాన్ని అర్థం చేసుకున్న సుభద్రమ్మ ఏడుపును ఆపుకోలేక పోయింది. వెక్కి వెక్కి ఏడువసాగింది. కాంతివిహీనాలైన ఆమె విశాల నేత్రాలు బాష్ప ధారలు కురిపిస్తున్నాయి.

"సుభద్రా!" అని ఉండబట్టలేని ఆవేదనతో, భార్య కంటి నుండి జారుతున్న నీటిని తుడిచి బావురుమన్నాడు సుదర్శనం.

ఆ రెండు జతల నేత్రాల నుండి స్రవించే ఒక్కొక్క జలబిందువూ, ఒక్కొక్క విశిష్ట [illegible]. వాటి [illegible] కట్టడం అసాధ్యం. వారి కళ్ళల్లో కళ్ళు కలిసి, ఆ రెండు [illegible] జీవితాన్ని [illegible] ఎండిన ఈ ప్రపంచ పథంలో సాఫీగా పురోగమింప జేశాయి. సుదర్శనం కారుస్తున్న కన్నీళ్ళు— ఇప్పటి వరకు సాగిన ఆ సుఖమయ జీవితం దూరమవుతుందేమో నని ఆక్రోశిస్తున్నాయి.

ఆయన ప్రేమైక హృదయ సరసిలో హాలాహలాన్ని సృజించి దూరం కావలసి వస్తున్నదేమో అని విలపిస్తోంది సుభద్రమ్మ కన్నీరు.

వారిద్దరి కన్నీటిలో అంతటి అంతరం ఉంది.

ఎవరూ ఎవరినీ దూరం చేసుకోలేని ఈ బలవత్తరమైన పవిత్రానుబంధాన్ని త్రెంచడంలో భగవంతుని సృష్టి రహస్యం ఏమిటన్న సందేహం— మృత్యుమందిర ప్రాంగణంలో అడుగిడబోతున్న సుభద్రమ్మను కలచివేస్తోంది. తన గుండె మీద తలవాల్చి ఏడుస్తున్న భర్త శిరోజాలు నిమురుతూ, "ఏమిటి ? మరీ పసిపిల్లవాడిలాగా ! ఊరుకోండి" అని సుభద్రమ్మ లాలించింది.

"సుభద్రా! నువ్వు నన్ను విడనాడితే ఈ ప్రపంచంలో నాకేం మిగులుతుంది ? నే నెవరికోసం జీవించాలి ?" అని సుదర్శనం వాపోయాడు.

సుభద్రమ్మ హృదయం ఆవేదనతో దహించుకు పోతోంది. తనకు మాత్రం ఆయన్ను వదిలిపోవడం ఇష్టమా ! లేదు. ఎంత మాత్రం ఇష్టంలేదు. ఒకవేళ ఈ క్షణంలో భగవంతుడే ప్రత్యక్షమై వరం కోరుకో మంటే 'నన్నాయన నుంచి వేరు చెయ్యకు' అని ప్రార్థిస్తుంది. తన ఈ ఆలోచనకు తనే నవ్వొస్తుంది సుభద్రమ్మకు. ఏమంతా పిచ్చి !... ఈ ప్రపంచంలో తన పాత్ర [illegible] రోజులు పూర్తయింది. మహా అంటే ఒకటి— రెండు రోజులు. [illegible] తెలుస్తూనే వుంది. ఇంకా ఇప్పుడు దైవం ప్రత్యక్షం కావడం, వరం కోరుకోమనడం... ఇవి దుస్స్వప్నాలు. అసలా ఆలోచన తన కెందుకు రావాలి? ఇంకా ఎందుకు బ్రతికుండాలి? తాను అనుభవించా[illegible] కేం మిగిలివున్నాయిగనుక? [illegible] భర్త లభించాడు. ఏ నాడూ [illegible] అనిగాని, [illegible] ఆలోచనను [illegible] ఆ ప్రియ[illegible] సన్నిధిలో [illegible] సంవత్సరాలు [illegible] [illegible]

తను అదృష్టవంతురాలు, అనుకుంది సుభద్రమ్మ గర్వంగా ! దొండపళ్ళ వంటి ముగ్గురు ప్రయోజకులైన కొడుకులు, లక్ష్మీమూర్తుల వంటి ఇద్దరు కూతుళ్ళు. ఇంకేం కావాలి తనకు ?

సుభద్రమ్మ అంతరంగం ఇలా ఆలోచిస్తూ ఉంటే సుదర్శనం మాత్రం దుఃఖంతో క్రుంగి పోతున్నాడు. సుభద్రమ్మతో తాను గడిపిన మధుర క్షణాలు ఒక్కొక్కటే తన హృదయాకాశంలో తటిల్లతల్లా మెరుస్తూ ఉంటే తెరలు తెరలుగా అతని దుఃఖం పొంగి పోతున్నది. తానొక దేవతలా ఆరాధిస్తూ వచ్చిన సుభద్ర శాశ్వతంగా విడచిపోతే తనేం చూసుకుని జీవించ గలడు ? ఇంతకాలం సుఖమయస్మృతులుగా ద్యోతకమై— ఆమెతో కలిపి ఆనందంగా నవ్వించి మురిపించిన క్షణాలన్నీ ఒక్కసారిగా— ఆమె కన్ను మూతలో విషాదాగ్ని జ్వాలలుగా మారి తన నిరుపేద హృదయాన్ని దహిస్తూ ఉంటే అదుర్భర వేదనను తనెలా సహించ గలడు ? బాధలోనూ, సంతోషంలోనూ కళతరగని ఆమె చిరునవ్వు దూరమైనప్పుడు ఈ ఇంట్లో, భవిష్యజ్జీవితంలో, తన హృదయ క్షేత్రంలో చెలరేగే భయంకర క్షామాన్ని ఎలా ఎదుర్కోవడం ? సుదర్శనం అనుభవిస్తున్న ఈ ఆవేదన వర్ణనాతీతమైనది.

సుభద్రమ్మ భర్తను ఓదార్చలేక పోతున్నది. అధికంగా మాట్లాడే శక్తిని క్రమక్రమంగా ఆమె నుండి లాగివేస్తున్నాడా దైవం.

"మిమ్మల్నెలా ఓదార్చాలో తోచడం లేదు. దయచేసి వూరుకోండి. ఒక్కసారి పెద్దబ్బాయిని పిలవండి." అంది, సుభద్రమ్మ.

ఆ గది గుమ్మంలోనే చతికిలబడి కూర్చున్న జగన్నాథం, తల్లి తనను గూర్చి అడగడం విని కన్నీరు తుడుచుకుంటూ లోపలికి వచ్చి "ఏమిటమ్మా ! ఏం కావాలి ?" అని ప్రశ్నించాడు.

సుభద్రమ్మ కొడుకు మొహంలోకి చూసి, "ఎందుకురా నాన్నా— ఆ కన్నీళ్ళు ? నీకేం తక్కువ చేశాన్రా! చూడు.... మీ నాన్నగారెలా అయిపోతున్నారో ! ఆయన్ని కాస్త బైటికి తీసుకు వెళ్ళు." అన్నది.

ఆ గది నుండి, మాతృమూర్తి సన్నిధికి దూరంగా వెళ్ళి ఉండటం ఆ సమయంలో జగన్నాథానికి ఇష్టంలేదు. అయినా తల్లి కోరిక. జగన్నాథం తండ్రి భుజం మీద చెయ్యి వేశాడు.

"సుభద్రా! నన్నెందుకిలా దూరంగా పంపిస్తావ్? నేను నీకేం ద్రోహం చేశాను ?" అని పట్టుబట్టాడు సుదర్శనం.

సుభద్రమ్మ సమాధానం ఇవ్వలేక పోయింది. ఏమని చెపుతుంది ? వూహించడం చేతగాని పసివానిలా పట్టుబట్టే భర్తకు ఎలా సమాధానమిస్తే సంతృప్తి కలుగుతుందో ఆలోచించే స్థితిలో లేదామె. అయినా ఆయన తనకు ద్రోహం చెయ్యడమేమిటి? చీమకైనా ద్రోహం తలపెట్టే స్వభావం కాదాయనిది: అంతా ఆయన పిచ్చి.... ఈ చివరి క్షణాల్లో తన్ను విడిచి ఉండటానికి బాధ పడుతున్నాడు. అంతే !

"మీరు నాకు ద్రోహం చేశారా ? ఎందుకొచ్చింది సందేహం మీకు ? ఎప్పుడైనా అలాంటి మాట అన్నానేమో పాపిష్టిదాన్ని !" అన్నది సుభద్రమ్మ.

# అఖండజ్యోతి

"లేదు సుభద్రా ! ఆ మాట అనకు. నీ మాటలకు అపార్థాలు తీసుకుంటే నా జీవితమే వ్యర్థం. నీ ఇష్టమేకానీ, వెళతాను. నీ ఎదురుగా ఏడవలేను." అంటూ సుదర్శనం లేచి కళ్ళు తుడుచుకుంటూ గది బైటికి వెళ్ళిపోయాడు.

సుభద్రమ్మ నిట్టూర్చింది. జగన్నాథం తల్లి మొహంలోకి చూస్తూ నిలబడిపోయాడు.

"జగ్గూ !" అని పిలిచింది సుభద్రమ్మ.

"ఏమిటమ్మా ?" అన్నాడు జగన్నాథం.

"నా చిట్టితల్లి శకుంతల ఎలా ఉందోరా ! కానుపు అయిందో లేదో ?" అని సుభద్రమ్మ ఆయాస పడుతున్నది.

"నువ్వు ఎక్కువగా మాట్లాడకమ్మా! చెల్లాయికేం ఫరవాలేదు. డాక్టర్లు బలానికి మందులు వాడుతున్నార్ట. నాలుగైదు రోజుల్లో ప్రసవమవుతుందని డాక్టర్లు గట్టిగా చెపుతున్నారని

తల్లి : నాయనా నూటికి నూరుమార్కులు తెచ్చుకోకుండా నూటికి రెండు మార్కులు వచ్చాయేమిరా నీకు.

కొడుకు: అది కాదమ్మా మా క్లాసులో 50 మంది వున్నారు. నేనే నూరు మార్కులు తెచ్చుకుంటే వాళ్ళకు వుండవుగా అందుకని రెండు మార్కులు తెచ్చుకున్నాను.

వెంకటేశ్వరన్ (అనంతపురం)

ఇవ్వాళే బావ ఉత్తరం వ్రాశాడు." అన్నాడు జగన్నాథం.

"నా గురించి దానికేమీ ఎక్కువగా తెలీనీకురా? ఇవన్నీ వింటే దానికి శాంతి ఉండదు." అని క్షణం ఆగి "పాపం ? పిచ్చితల్లి ! మొగ పిల్లాడు కావాలని కలవరిస్తోంది. ఈసారి దానికి తప్పకుండా కొడుకే పుడతాడు. ఏమంటావురా జగ్గూ ?" అన్నది సుభద్రమ్మ.

"అవునమ్మా ! మొన్న నెవరో జ్యోతిష్కుడు కూడా అలాగే చెప్పాడని ఆ మధ్య ఉత్తరం వ్రాసింది" అన్నాడు జగన్నాథం. చిన్న చెల్లాయి రాధ మీద కూడా లేనంత అభిమానం అమ్మకు శకుంతల మీద. దానికి కొడుకు పుట్టిన వార్త చెవిని పడితే అమ్మ ఎంత మురిసి పోతుందో.... అనుకున్నాడు జగన్నాథం.

"రాధ ఏం చేస్తోందిరా ?" అడిగింది, సుభద్రమ్మ.

"పూజ గదిలో ఉందమ్మా !" అన్నాడు జగన్నాథం.

"దాని పిచ్చి దానిది. పయసు మళ్ళిన తన తల్లిని బ్రతికించమని పూజలు చేస్తోందా ?" అని నవ్వింది, సుభద్రమ్మ.

జగన్నాథం క్రుంగి పోయాడు. తన తల్లి జీవితం ఆఖరి ఘడియల్లో ఉందని అతనికి తెలుసు. ఆమెను బ్రతికించుకోవడం అసాధ్యమనీ తెలుసు. అన్నీ తెలిసీ— ఆ మాటను తల్లి స్వయంగా అంటుంటే అతని గుండె పగులుతున్నట్లవుతోంది.

"జగ్గూ ! నీ తమ్ముళ్ళు...." అని సుభద్రమ్మ వాక్యం పూర్తి చెయ్యలేక నిస్సహాయంగా కొడుకు వైపు చూడసాగింది.

"వస్తారమ్మా! ఈపాటికి వచ్చేస్తూ ఉంటారు" అన్నాడు జగన్నాథం.

కాస్త కూస్త దూరాన లేరు వాళ్ళు. పెద్ద తమ్ముడు మద్రాసు నుండి, చిన్న తమ్ముడు బొంబాయి నుండీ రావాలి. ఆలస్యం ఎలానూ జరుగుతుంది. వారికి తల్లి ఆఖరి చూపులు అందుతాయా లేదా అన్నదే జగన్నాథం బెంగ. వాకిట్లో రోడ్డున పోయే టాక్సీహారన్ మోగినా, రిక్షా గంట వినిపించినా అతని ప్రాణం లేచొచ్చేది. వాళ్ళు కూడా వచ్చేస్తే తల్లికి పరిపూర్ణమైన శాంతి లభిస్తుందని అతని ఆశ. ఇంత పెద్ద వయస్సులో కన్ను మూయడానికి సిద్ధంగా ఉన్న తల్లి ఏ కొంతలోను బాధపడకూడదు.

"జగ్గూ ! వెళ్ళి మీ నాన్న దగ్గరుండు.... పోనాన్నా ?" అని సుభద్రమ్మ నిట్టూరుస్తూ కళ్ళు మూసుకుంది. జగన్నాథం బరువుగా బైటికి కదలి పోయాడు.

సుభద్రమ్మ మనసులో ఎన్నో స్మృతులు. ఒకదాని వెంట ఒకటిగా పరిభ్రమించసాగినై. జీవితంలో సర్వస్వమని నమ్ముకున్న రఘుపతిని హృదయ విదారకమైన పరిస్థితుల్లో దూరం చేసుకున్న పిదప— కారుచీకటై పోతుందనుకున్న జీవితం— ఇంత ప్రశాంతంగా, ఆనందంగా గడుస్తుందని కనీసం స్వప్నంలో కూడా తాను వూహించ లేదు.

రఘుపతి ! తన మేనమామ కొడుకు. ఉన్నీ పాస్తుల్లో చూసుకున్నా, అంద చందాల్లో చూసుకున్నా తనతనితో సరితూగలేదు. అయినా ఒకరిపై ఒకరు ఆశలూ, అభిమానాలూ పెంచుకున్నారు. తన జీవిత భాగస్వామిగా అతన్ని ఎన్నుకోవడానికి కారణం అందచందాలు చూసీ, ఐశ్వర్యాన్ని చూసీ కాదు. అలా జరిగితే తాను పెంచుకున్న ఆశలకూ, అభిమానాలకూ అర్థం ఉండదు. అతని మనస్సు ! దాన్లో నిండి ఉన్న ప్రేమనూ, అమాయకత్వాన్నీ చూసి, ఆ ప్రేమా, అమాయకత్వమూ తన జీవితానికి సుఖ శాంతులను ప్రసాదిస్తాయని కలలు కన్నది.

"సుభద్రా ! నేనో అమాయకుడ్ని. నన్నొక వ్యక్తిగా నిలబెట్టే బాధ్యత నీదే ! ఎలా చూసుకుంటావో మరి !" అని రఘుపతి రహస్యంగా అప్పుడప్పుడు అనే మాటలు విని తనెంత మురిసి పోయేదో ! తన వంటి స్త్రీ అలాంటి ఆధిక్యతకంటే కావలసింది లేదనుకునేది. కాని ఆ గాలిమేడలన్నీ హఠాత్తుగా కూలిపోయాయి. ఇందుకెవరు బాధ్యులన్న ప్రశ్న నాటికీ నేటికీ జవాబు లేనిదిగానే మిగిలిపోయింది. తన ఇరువురి పెళ్ళి మరింక రెండు మాసాల్లో జరుగుతుందనగా రెండు కుటుంబాలకీ మధ్య కలతలు రేగాయి— ఆస్తి పాస్తుల వ్యవహారాల్లో, అవి చిలికి గాలివానలా మారాయి. చూస్తూ

ఉండగానే ఆ ఇంటి మీది కాకి ఈ ఇంటి మీద వాలి కూడని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ స్థితిలోనే రఘుపతికీ తనకూ మధ్య దాటశక్యంగాని అగాధం ఏర్పడింది. ఆ దశలో ఇరువురికీ ఆ అగాధాన్ని దాటి పరస్పరం ఏకం కావాలన్న ఆకాంక్ష బలంగా ఉండేది. అయితే ఆ నాటి స్థితిగతుల దృష్ట్యా కొన్ని పరిధుల్లో బంధింపబడి— స్వేచ్ఛావిహీనురాలైన తనూ, తల్లిదండ్రులను ధిక్కరించలేని బలహీనుడై రఘుపతీ మౌనంగా ఉండి పోవలసి వచ్చింది. కొద్ది రోజుల్లోనే పరిస్థితులు చక్కబడక పోవన్న ధైర్యమూ, ఆశా తమచుట్టూ అల్లుకున్న కారు చీకటిలో కాంతి రేఖలయ్యాయి.

కాని అలాంటిదేమీ జరగలేదు. పరిస్థితులు మరింత విషమించాయి. పట్టుదలకూ, పంతాలకూ పోయి తండ్రి తనకు వేరే సంబంధాలు వెదకసాగాడు. తనేం చేస్తుంది. కన్నీరు కార్చింది. గుండె పగిలేలా లోలోపలే ఏడ్చింది. హైందవ ధర్మశాస్త్రం ఏడుపు విషయంలో స్త్రీకి సంపూర్ణమైన స్వాతంత్ర్యాన్నిచ్చి ఇంత పుణ్యం సాధించుకుంది.....

సుభద్రమ్మ ఏదో చప్పుడు విని ఆలోచనల్లోంచి తేరుకుని కళ్ళు తెరిచింది. ఎదురుగా రెండో కొడుకు సుబ్బారావు.

"అమ్మా !" అని పిలిచాడు బాధగా.

"రా బాబూ! అదేమిట్రా అలా చిక్కిపోయావు?" అని పిల్చింది సుభద్రమ్మ చేజాపి.

"నాకేమమ్మా ! నిక్షేపంలా ఉన్నాను. నిన్నిలాంటి స్థితిలో చూడవలసి వస్తుందనుకోలేదమ్మా !" అన్నాడు సుబ్బారావు కన్నీళ్లు తుడుచుకుంటూ.

సుభద్రమ్మ ఆప్యాయంగా "పిచ్చినాన్నా !" అని "కోడలూ పిల్లలూ ఏరిరా ?" అని ప్రశ్నించింది. అంతలోనే సుబ్బారావు భార్యా, పిల్లలూ, అంతవరకూ వంటింట్లో ఉన్న జగన్నాథం భార్యా, పూజగదిలోంచి రాధా ఒకేసారి లోపలికి వచ్చారు.

జగన్నాథం మాత్రం వీధి అరుగుమీద కూర్చుని కడసారపు తమ్ముడు ప్రభాకరం కోసం ఎదురు తెన్నులు చూస్తున్నాడు. సుదర్శనం పెరట్లో నూతి పళ్ళెం మీద కూర్చుని ఎదురుగా ఉన్న జామచెట్టు వైపు తదేక దృష్టితో చూస్తున్నాడు. ఒకనాడు ఆ చెట్టులోని పచ్చదనం పెరడుకే వింత శోభను కలిగించింది. తను కాసిన పళ్ళతో ఇంటిల్లిపాదినీ తీయదనంతో ముంచి తేల్చింది. అదీ నాటికి జీర్ణావస్థలో ఉంది. ఆకులన్నీ రాల్చి, ఎండి, తన దుస్థితికి దుఃఖిస్తున్నట్లుంది. ఎప్పుడో చాలా సంవత్సరాల నాడు సుభద్ర స్వహస్తాలతో ఆ మొక్కను నాటింది. అపురూపంగా పెంచింది.

"చెట్లంటే అంత ప్రేమ దేనికి సుభద్రా నీకు !" అనడిగాడు తను.

సుభద్ర మనోహరంగా నవ్వి, "చెట్టు— జీవితంతో సమాన మనిపిస్తుంది నాకు. నీరుపోసి ప్రేమగా చూసుకుంటేనే పరమార్థం. ఫలాలు అనుభవించమా ? ఆనందించమా ! ఎంత ప్రేమ చూపితే అంత ఫలితం !" అనేది.

సుభద్ర ఎంతటి ఉన్నతురాలు ! ప్రత్యల్ప విషయాన్నీ జీవితానికి అన్వయించి తనకు పాఠాలు నేర్పేది. సుభద్రకు చెట్లంటే చాలా ప్రేమ. ఆమె స్వయంగా నీరుపోసి పెంచిన ఆ జామచెట్టు వాడి పోయింది. ఎండిపోయింది. జీర్ణావస్థలో ఉంది.

సుదర్శనం మరోసారి చెట్టును పై నుండి క్రింది వరకూ పరీక్షగా చూశాడు. ఓ కాకి వచ్చి చెట్టు మీద వాలింది. అది వాలిన చిన్న కొమ్మ అదివరకే సగం విరిగి ఉంది. కాకి వాలగనే మిగతా సగం కూడా విరిగింది. కొమ్మ క్రింద పడింది. కాకి ఎక్కడికో ఎగిరి పోయింది. సుదర్శనం మనస్సు చివుక్కుమంది. చెట్టు పూర్తిగా ఎండి పోయింది. సుభద్ర కులాసాగా తిరుగుతున్నంత కాలం ఏ రోజూ మరిచిపోకుండా ఆ చెట్టుకు నీరు పోస్తూనే ఉండేది. కొన్ని మాసాల నుంచి దానికుదుట్లో నీరే పొయ్యడం లేదెవరూ !

సుదర్శనం నూతిపళ్ళెం మీంచి లేచి, గబ—గబ ఒక బాల్చితో నీళ్ళుతోడి, ఎండిపోయిన జామచెట్టు మొదట్లో పోయసాగాడు.

బాల్చిలోంచి క్రింద పడుతున్న నీటిలాగే అతని కళ్ళల్లోంచి అశ్రువులు ధారాపాతంగా కారుతున్నయ్.

బాల్చితో నీళ్ళు పొయ్యడం పూర్తిచేసి సుదర్శనం మళ్ళీ వెళ్ళి నూతి పళ్ళెం మీద కూర్చుని గత స్మృతి ప్రకరణంలోని పుటలు త్రిప్పకోసాగాడు.

సుభద్రను చూచిన మొదటి క్షణం తన దృష్టిలో ఎంత విలువైనది ! తల్లి దండ్రులను చిన్నతనంలోనే పోగొట్టుకున్న ఒంటరి బ్రతుకు తనది. తనలాగే నా అన్న వాళ్ళులేని దూరపు బంధువు ఒకావిడ— తరగని ఆస్తితో పాటు తననూ పెంచి పెద్ద చేసింది. విలువైన విద్యాబుద్ధులను అతిశ్రద్ధగా చెప్పించింది. పాతిక వసంతాల వరకూ తనావిడను తల్లిలా అంటి పెట్టుకున్నాడు. ఆవిడ వృద్ధురాలై పోయింది. తనకు పెళ్ళి ప్రయత్నాలు చెయ్యసాగింది. కాని అవి సఫలమై తనని ఒక ఇంటివాణ్ణి చెయ్యక ముందే ఆవిడ కన్ను మూసింది. తల్లిలాంటి ఆ వృద్ధురాలిని పోగొట్టుకుని బావురుమని ఏడుస్తున్న తనను ఓదార్చేందుకు ఒక ఆజాను బాహు విగ్రహం వచ్చి ఆప్యాయంగా తన భుజం పట్టుకుంది. తాను మెల్లిగా తలెత్తి చూశాడు. ఆ !.... గుర్తొచ్చింది. నెలరోజుల నాడు తన డాబాకు పదిహేను గజాల కవతలగా ఉన్న పెంకుటింట్లో అద్దెకు దిగిన వ్యక్తి ఆయన.

"బాధ పడకండి. వయస్సు మళ్ళిన వాళ్ళు ఏ నాటికి రాలిపోవలసిందే ! ఇప్పుడే మీ నౌకరు వచ్చి చెప్పాడు.... ఇంట్లో మీరొక్కరే ఉన్నారనీ, కాస్త సాయంగా రమ్మనీను. ఇలా ఏడుస్తూ కూర్చుంటే ఎలా చెప్పండి. జరగవలసిన కార్యక్రమం బోలెడుంది." అన్నాడాయన.

"అంతా మీ చేతుల మీదుగానే కానివ్వండి." అంటూ తను జేబులోంచి ఓ బరువైన పర్సు తీసి ఆయనకు అందించాడు.

కార్యక్రమమంతా పూర్తయి పోయేవరకూ తనాయన చెప్పినట్లు చెయ్యడం వినా మరేమీ అనలేదు. ఆ తరువాత తాపీగా కూర్చుని భవిష్యత్తును గూర్చి ఆలోచించుకుంటూ ఉండగా ఆయన వచ్చాడు. ఒక చిన్న నోటు పుస్తకం తనకు అందించాడు.

"మీరు నా చేతికిచ్చిన డబ్బు తాలూకు లెక్కలండీ !" అన్నాడు.

యాధాలాపంగా తను పుస్తకంలోకి చూశాడు.

అగ్గిపెట్టె కర్పూరంకాడ అందులో వ్రాసి వుండటం తన్ను ఆశ్చర్యచకితుణ్ణి చేసింది. అప్పుడే తనలో కొన్ని సందేహాలు ఉద్భవించాయి. ఆయన అసలు ఎవరు ? ఎక్కణ్ణుంచి వచ్చాడు ? ఆయన పుట్టు పూర్వోత్తరాలేమిటి ?

ఇవే ప్రశ్నలు ఆయన్ను అడిగితే— ఆయన విషాద భరితమైన మందహాసం చేశాడు.

"నా పేరు బలరామయ్య ! బ్రతికి చెడినవాణ్ణి. ఆస్తి లగాదాల్లో ఆస్తంతా అప్పుల వాళ్ళకీ నా బావమరిది పుణ్యాన— ఉప్పుజెప్పి మిగిలింది చేత బట్టుకుని పుట్టి పెరిగిన ఊళ్ళో తలెత్తుకోలేక ఇన్ని వందలమైళ్ళు వచ్చి పడ్డాను. బంధువులకు అయినవాళ్ళకూ ఈ జన్మలో మళ్ళీ నా ముఖం చూపించకూడదన్న నా నిర్ణయమే నన్నిక్కడికి విసిరేసింది" అన్నాడాయన.

చెప్పినవి రెండు ముక్కలే అయినా చరిత్రనంతా విశద పరచాడాయన. ఊరూ, పేర్లూ అడగడం అనవసరం అనిపించింది తనకు.

43 వ పేజీ చూడండి



"మీకు అభ్యంతరం లేకపోతే ఒక్కసారి మీ ఇంటికి రావాలని ఉంది" అన్నాడు, తను.

"అయ్యో ! అభ్యంతరం ఏముంది ? ఇప్పుడే వెళదాం రండి.' అన్నాడాయన.

వెంటనే ఆయన వెంట తను బయలుదేరాడు.

"ఈవిడ నా భార్య ! ఈమె నా ఒక్కగా నొక్క కూతురు సుభద్ర !" అని ఆయన, ఇంట్లో అడుగు పెట్టగానే హాలులో కంగరుగ లేచి నిలబడ్డ వ్యక్తులను పరిచయం చేశాడు— తనకు. ఒక పరాయి యువకుని ఎదుట హఠాత్తుగా నిలవవలసి వచ్చిందన్న లజ్జతో అవనత శిరస్కయై, యౌవన శుభ్ర శోభారమణీయతలు వెలారుస్తూ నిలచి ఉన్న సుభద్రను తనొక్క క్షణం కన్నులు పండువుగా చూసి మేను మరచాడు.

సుభద్రను చూచిన మొదటి క్షణం గుర్తుకు రాగానే సుదర్శనం శరీరం జలదరించింది. అతను ఆలోచనల్లోంచీ తేరుకుని కళ్ళు తెరిచాడు.... ఎదురుగా జీర్ణావస్థలో ఉన్న జామచెట్టు. చెట్టు పై నుండి క్రిందికి పాకివచ్చి నేల మీద చెల్లా చెదురుగా అటూ ఇటూ పోతున్న చీమల మీద నిలిచి పోయింది అతని దృష్టి. ఆ చెట్టు ఆకులతో పచ్చ పచ్చగ ఉన్నంత కాలం ఆ గండు చీమలు హాయిగా ఉన్నాయి. ఇక మీదట మరో చోటికి తరలి పోవాలనుకున్నాయి కాబోలు ! అయితే వెనుకటి ఇంటితాలూకు స్మృతులను అవి చెరుపుకో గలవా ?

సుదర్శనానికి ఏడుపు పొంగు కొచ్చింది. కళ్ళు తుడుచుకన్నాడు.

"నాన్నా !" అంటూ లోపల్నుంచి వచ్చాడు జగన్నాథం.

సుదర్శనం తల త్రిప్పి చూశాడు.

"డాక్టరుగారు వచ్చారు." అన్నాడు జగన్నాథం.

సుదర్శనం శరీరం ఆకులా గజగజ వణికింది.

"డాక్టరు వచ్చాడా ! జగ్గూ ! ఆయన పెట్టిన మూడు రోజులగడువులో ఇది ఆఖరి రోజు కదూ !" అని అతను బావురుమన్నాడు.

"నాన్నా ! ఏమిటిది ?" అని మాత్రం అనగలిగాడు జగన్నాథం. అంత వయస్సొచ్చి, పరిపూర్ణ మానవుడిగా మారిన తండ్రిని ఓదార్చే శక్తి జగన్నాథానికి లేదు. అందుకే క్షణం ఆగి, 'నాన్నా ! ఒకసారి డాక్టరు గారితో.... అని అతను తన వాక్యాన్ని పూర్తి చెయ్యక ముందే సుదర్శనం అడ్డుపడ్డాడు.

"వద్దురా జగ్గూ ! డాక్టరు ఈ వేళ గడిస్తే గాని ఏమీ చెప్పలేనంటాడు. ఆ మాట ఆయన నోటి వెంట వినలేన్రా ! నన్నిక్కడే ఉండనీ !" అన్నాడు, సుదర్శనం.

జగన్నాథం మాటుమాట చెప్పలేక— లోపలికి వెళ్ళాడు.

డాక్టర్ లక్ష్మీపతి సుభద్రమ్మ గదిలో ఉన్నాడు.

"చూడండి ! మీరిలా ఆవిడ మంచం చుట్టూ చేరడం బాగ లేదు. ఆవిడకు విశ్రాంతి అవసరం" అంటున్నాడు, లక్ష్మీపతి. మరు క్షణంలో మబ్బు రాధతో సహా గదిలో ఉన్నవారంతా బైటికి వచ్చేశారు. రాధ వెక్కి వెక్కి ఏడుస్తోంది. జగన్నాథం ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

"ఊరుకో అమ్మా !" అన్నాడు,

# అఖండజ్యోతి

(21 వ పేజీ తరువాయి)

"పెద్దన్నాయ్ ! అమ్మకు మాట పడిపోయిందిరా !" అందామె.

జగన్నాథం— రధను వదిలి తల్లి గదిలోకి వెళ్ళాడు. సుభద్రమ్మ అప్పుడే కళ్ళు తుడుచుకుంటోంది. డక్టర్ లక్ష్మీపతి ఆవిడకు ఇంజక్షన్ ఇస్తున్నాడు.

"డాక్టర్. ఈ చివరి దశలో అమ్మకు మాట్లాడే శక్తిని ప్రసాదించండి. మూగగా, సజలనేత్రాలతో ఆవిడ సంజ్ఞలు చేస్తుంటే మేము భయంకర వాతావరణంలో జీవించలేము." అన్నాడు జగన్నాథం ఆత్రంగా.

"ఫరవ లేదు జగన్నాథం. ఈ స్థితి కొంత సేపే !" అంటూ లక్ష్మీపతి ఇంజక్షన్ ఇవ్వడం ముగించి సామాను సర్దుకుని బాగ్ తీసుకుని లేచి నిలబడ్డాడు.

"మళ్ళా సాయంత్రం వచ్చి చూస్తాను. ప్రొద్దున ఇచ్చిన మందే వాడండి" అంటూ బైటికి నడిచాడు. కొన్ని క్షణాల్లో బైట ఉన్న ఆయన కారు స్టార్టయిన శబ్దం వినిపించింది. జగన్నాథం తల్లి మొహంలోకి చూశాడు. ఆమె కళ్ళు మూసుకు పడుకుంది. జగన్నాథం మళ్ళీ వీధి అరుగు మీదికి వెళ్ళి— కడసారపు తమ్ముడు ప్రభాకరం కోసం ఎదురు చూస్తూ నిలబడ్డాడు.

గదిలో సుభద్రమ్మ నిద్రపోవడం లేదు. ఆమె అంతరంగం ఆలోచిస్తూనే ఉంది......

ఆ యువకుని ఎదురుగా నిలబడి— సిగ్గుతో కుంచించుకు పోయింది— తన శరీరం. ఛీ ! ఏమిటి మనిషి ? క్రొత్త అన్నా లేకుండా అలా నిలువెల్లా గుచ్చి గుచ్చి చూస్తాడేమిటి ?— అనుకుంది మొదటిసారి అకస్మికంగా ఆయన ఎదుట పడ్డ— తను. ఛీ ! అనుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది.

"మీ ఇంటిని కాంతివంతం చేస్తోంది మీ అమ్మాయి" అన్నాడాయన తను లోపలికి వెడుతుంటే !

ఈ మాట ఆ క్రొత్త వ్యక్తి నోటి వెంట విన్నప్పుడు తండ్రిలో ఎలాంటి సంచలనం కలిగిందో తనకు తెలీదు. కాని తనకు మాత్రం అసహ్యమనిపించింది. రఘుపతి నోటి వెంట ఇలాంటి మాటలే విన్నప్పుడు తనకు కలిగిన చ్ఛీత్కరింతలు లేకపోగా ఒంటి మీద తేళ్ళూ జెర్రులూ పాకుతున్నట్లయింది. తరువాత కొన్నాళ్ళపాటు ఆయన రాకపోకలు నిరాటంకంగా సాగినై. ఒక రోజున తండ్రి తల్లితో అంటుంటే విన్నది—

"సుభద్ర మీద సుదర్శనానికి మంచి అభిప్రాయం ఉందే !" అన్నాడు తండ్రి, ఆనందంతో ఉబ్బిపోతూ.


"ఉంటే సరిపోయిందా ? అతని అంతస్తుకు తగిన కట్నాలూ కానుకలూ ఇవ్వద్దూ !" అన్నది తల్లి.

"అవేమీ తనకు వద్దంటున్నాడు. నా అన్న వాళ్ళు లేని తనకు మనమే సర్వస్వమన్న భావం చేస్తున్నాడు."

"మన పరిస్థితులన్నీ చెప్పారా ?"


## నేషనల్ ట్రాన్సిస్టర్ రు. 72/-

జపాన్‌లోతయారైన పాకెట్ రేడియో, పెద్ద రేడియో వలె పని చేయును అన్ని ట్రాన్‌సిస్టర్లు, లౌడ్ స్పీకర్లు గ్యారంటీగలవి. జపానులోతయారైనవి.



మీరు కోరినచోట సంగీతం, వార్తలు వినవచ్చు. స్థానికంగా ప్రపంచంలోని ప్రతిస్టేషను వినవచ్చు. వినుటకు సిద్ధంగా పంపబడును. టార్చి సెల్‌తో పనిచేయును అనువైనది. అందమైనది. తేలికైనది. 3 సం॥ గ్యారంటీ. ధర రు. 72/–VPP చార్జీలు రు. 6/—రేడియో తోలుకేసు రు. 7/–

M/s Ceylon Rrdios (ASW-72)
P. Box 1257, Delhi-6.




## డాక్టర్ వృత్తి చేయండి



విరామకాలంలో ఇంటలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి:

**Indian Homoeopathic College,**
(APW), JULLUNDUR CITY

"చెప్పబోతే వినే స్థితిలో లేడు. అవన్నీ తనకు అనవసరమన్నాడు. కేవలం అతను సుభద్రను కోరుతున్నాడు. దానిపేరెత్తితే చాలు ! ఒక దేవతను గురించి మాట్లాడుతున్నట్టు ఉంటున్నాడు. తన ఇంటికి సుభద్రే వెలుగుట. అటువంటి వాడితో నిజంగా సుభద్ర సుఖపడుతుందే !" అని మురిసి పోతున్నాడు తండ్రి. ఆయన ఆనందానికి కారణం తనకు బాగా తెలుసు. దేనికీ లోటు లేకుండా బ్రతికిన

## అఖండజ్యోతి

స్థితి నుంచి ఒక్కసారి క్రిందికి దిగజారిన తండ్రికి తను గుండెల మీద కుంపటి. కట్నం కానుకలు కోరకుండా తనను పెళ్ళాడేందుకు ముందుకివస్తున్న అల్లుణ్ణి తలుచుకుంటే ఆనందంగాక ఏమిటి ? అయితే తండ్రి ఆలోచించలేనిది కూతురి సుఖ సంతోషాలను గురించి. తనతనితో ఏం సుఖపడు

తుంది ? మనస్సు ఎన్నడో ఒకరికి అర్పించి, మాంగల్యం మరొకరికిచేత కట్టించుకుని సాధికారంగా అతను తన సర్వస్వాన్నీ స్వాధీన పరుచుకుంటున్నప్పుడు సఖ్యానికి తావేది ? ఈ సమస్యను గూర్చి ఎవరూ ఆలోచించరు. తను లోపల్లోపలే కుళ్ళి—కుళ్ళి ఏడ్చింది. దుఃఖం— బలీయమైన పరిణామాన్ని అడ్డలేక పోయింది. పెళ్ళి జరిగిపోయింది.

తండ్రి— తనకిప్పటికీ గుర్తు— తన పెళ్ళి


దిన దినానికీ... అతిమనోహర సౌందర్యానికి
రెక్సోనా




రెక్సోనా మీ చర్మంలో నల్లాప మాడి దిన దినానికి శరీర సౌందర్యాన్ని పోషిస్తుంది. అబ్బురం కాదు. రెక్సోనాలో 'కేడిల్' వున్నది... చర్మానికి సొగసుగలిగించే నూనెల మిశ్రమం, దానిలో ఎక్కువగా ఆనందకరమైన పరిమళం వున్నది:—మీ శరీరాన్ని అతి సౌందర్యంగాను, తాజాగాను, సువాసనగాను వుంచుతుంది.

కేడిల్‌తో గూడిన రెక్సోనా మీ చర్మానికి గుణకారి

RX. 24-140 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

శుభలేఖతో— అభిమానాన్ని చంపుకుని స్వగ్రామా నికి వెళ్ళి మామయ్యను ఆహ్వానించాడు. అదీ తల్లి బలవంతం మీద. కాని ఘోరమైన అవమానం పొంది తిరిగి వచ్చాడు. రఘుపతి ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయాట్ట. అసలే జబ్బు మనిషి.... అత్తయ్య బెంగతో మంచం పట్టి ఈలోకాన్ని విడి చిందట. ఈ విషయాలు చెప్పి మామయ్య నాన్నను నానా మాటలూ అని ఇంట్లోంచి గెంటించ బోయాడట. ఈ మాటలు చెబుతూ తండ్రి కళ్ళు తుడుచుకుంటే తన గుండె మండి పోయినట యింది. తండ్రి బలహీనతకూ, రఘుపతి పిరికి తనానికీ, మామయ్య క్రూర చర్యలకూ ఏడ్చి వూరు కుంది.

ఆఖరుకు పెళ్ళి పీటల మీద ఈయనగారు తన మెడలో మాంగల్యం కట్టేటప్పుడు చివరిసారిగా రఘుపతి తన కళ్ళ ముందు మెదిలాడు. అంతే ! ఆ తరువాత ఈ నలభై వసంతాలలో ఎన్నడూ తన స్మృతులు అతనికి కాస్తయినా చోటు ఇవ్వలేదు. కాని. . . .

కాని.... ఈ వేళ తనిలా మరణ శయ్యమీద క్షణాలు లెక్కించుకుంటున్న సమయంలో ఎందు కతను గుర్తొస్తున్నాడు ? భగవంతుడా ! మర ణించాడో, జీవించి ఉన్నాడో కూడా తెలియని ఆ పిరికి వాడు నా నైర్మల్యతను ఎందుకిలా కలుషితం చేస్తున్నాడు ? ఈ ఆఖరి ఘడియల్లో ఒకసారి అతన్ని చూస్తే బాగుండునన్న ఆకాంక్షకు పర్యవ సానం ఏమిటి ?

"రఘుపతి !"

— సుభద్రమ్మ పెదవులు పెరుగా అస్పష్టంగా ఉచ్చరించాయి.

ఎక్కడో నూతిలో నుండి వినవస్తున్నట్లుందా పిలుపు.

అప్పుడే గదిలో అడుగుపెట్టిన సుదర్శనం కర్ణ రంధ్రాల్లో ఆ పిలుపు సూటిగా— గ్రుచ్చు కుంది.

కణకాలం రెప్పలు తాటిస్తూ సుదర్శనం సుభ ద్రమ్మను పరీక్షగా చూశాడు. సుభద్రమ్మ కళ్ళు మూసుకునే ఉంది. ఆమె పెదవులు మాత్రం "రఘుపతి !" అని స్పందిస్తూనే ఉన్నాయి.

సుదర్శనం కంపించి పోయాడు. ఎవరీ రఘు పతి ? సుభద్రమ్మకెలా తెలుసు ? అతనికీ ఆమెకూ ఏమిటి సంబంధం ? ఈ ప్రశ్నలు ఒక్కసారి ఉప్పె నలా అతనిలో ఉప్పొంగాయి.

"సుభద్రా !" అన్నాడు సుదర్శనం కంపించే గొంతుతో.

సుభద్రమ్మ కళ్ళు తెరచింది.

"సుభద్రా ! రఘుపతి ఎవరు ?" అన్నాడు సుదర్శనం.

సుభద్రమ్మ భర్త గొంతులోని కంపనాన్ని అర్థం చేసుకుంది. పెదవులు విప్పింది. ఏదో చెప్ప బోయింది. కాని ఆ చెప్పదలచిన మాటలు పెదవి దాటలేదు. ఆమె మాట్లాడలేక పోతున్నది. కన్నీరు మాత్రం కారుస్తోంది.

"చెప్పు సుభద్రా ! ఒక్క మాట చెప్పు. రఘు పతి ఎవరు ? ఎందుకతన్ని కలవరిస్తున్నావ్ ? విడదీనా అనుబంధం ఏర్పడిన ఈ నలభై ఏళ్ళ కాలంలో ఎన్నడూ కనీసం మాట వరసకైనా రఘు పతి పేరెత్తలేదు నువ్వు ! అతనెవరు ? చెప్పాలి సుభద్రా ! ఆ వివరం వినకపోతే నాకు పిచ్చెక్కు తుంది. నేనెలా వూహిస్తానో చెప్పలేను." అంటూ సుదర్శనం ఆవేశంతో మాట్లాడుతున్నాడు. ఏడు స్తున్నాడు. పిచ్చి ఆవేశంతో సుభద్రమ్మ చేతులను కుదుపుతున్నాడు.

అతనెంత ఆవేశంతో ఉన్నాడో— అంతకు వంద రెట్లు ఆదుర్దా పడుతున్నది సుభద్రమ్మ. తన అవివేకం అప్పుడు అర్థమైందామెకు. విచక్షణా రహితంగా ఆ ప్రేమపూరిత హృదయంలో అనుమాన బీజాలు నాటింది. ఆయన మనస్సులో చిచ్చు రగిల్చింది. ఇన్ని సంవత్సరాలుగా తన హృదయంలో ఎక్కడో మారుమూల చీకటి కోణాల్లో అణగి పోయిన రఘుపతి పేరును ఉచ్చరించి— తానాయన దృష్టిలో ఇంతవరకు నిలుపుకున్న స్థానానికి వ్యతి రేకమైన భిన్న రూపాన్ని ధరిస్తోంది. భగవంతుడా! నాకీ క్షణంలో మాట్లాడే శక్తి నివ్వు....అని మూగగా రోదిస్తోంది— సుభద్రమ్మ.


"సుభద్రా ! ఎవరా రఘుపతి ? నీ హృదయంలో అతనికున్న స్థానం ఎలాంటిది ? చెప్పు..." అన్నాడు సుదర్శనం— గంభీరంగా ?

నోరు రావడం లేదన్నట్లు సంజ్ఞ చేసింది— సుభద్రమ్మ.

"జగన్నాథం! డాక్టరుకు కబురుపెట్టు" అని అరిచాడు, సుదర్శనం.


# హిమాలక్స్

లోపల ఆటోమేటిక్ దీపమున్నది.
అయినప్పటికి ధర రూ. 995 మాత్రమే!*



ఇదెకాక, 3 ఆకర్షవంత మగు పరికరాలను చూడండి - క్రిస్పేటరు, స్టాండు, టేబిలు టాప్.

సీల్డ్ హీట్ ఎబ్జార్బ్షన్ యూనిట్‌కు 5 సంవత్స రములవరకు గ్యారంటీ. కేబినెట్ మరియు కంట్రోల్స్ కూడా 1 సంవత్సరమువరకు గ్యారంటీ.

*ఈ ధర ఎక్సైజు డ్యూటీతోసహా. అమ్మకం పన్ను, ఆక్ట్రాయ్, తదితర పన్నులు అదనం, అవి యివ్వవలసిన ప్రదేశాల్లో. బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు నగరాల్లో ఇంటిలో అమర్చటానికి హిమలక్స్ మొత్తం ధర రూ. 1115—అంటే, భారతదేశంలో అత్యంత తక్కువ ధర నిర్ణయింపబడ్డ రిఫ్రిజరేటరు.

అనేక డిలర్లు ఔదార్యమగు వాయిదా కొనుగోలు షరతులు ఇస్తున్నారు.

వినార్ లిమిటెడ్, 2A థియేటర్ రోడ్డు, కలకత్తా-16.

JWTIV 2109

మద్రాస రాష్ట్రములో డీలర్లు :

* ముహమద్ ఇబ్రహీం & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు 2. * పూర్ణిమ ఏజెన్సీస్, మద్రాసు-1. * ది మర్కెంటైల్ ఏజెన్సీ, మధురై-1. * ప్రవీన్ ఆటో డిస్ట్రిబ్యూటర్స్, కోయంబత్తూరు-12. * శివరామ్ ట్రేడర్స్, సేలం-1. * ఎస్. ఆర్. ఎస్. ఏజెన్సీస్, తిరునల్వేలి-1.

# అఖండజ్యోతి

సుభద్రమ్మ కన్నీటితో భర్తను చూసింది.

"సుభద్రా! నువ్వెవరో, ఎక్కడిదానవో, నీ గత చరిత్ర ఏమిటో నాకు తెలియు. నేనే విధంగానూ, ఎవరిచేతనూ. . . వంచింప బడలేదు కదా?" ఈ మాటలు అంటూంటే సుదర్శనం హృదయంలో అగ్ని పర్వతాలు పగులుతున్నాయి.

సుభద్రమ్మ రెండు చేతుల్తోను మొహం కప్పుకుంది. ఈ విపత్కర పరిణామం తనకు మాట్లాడే శక్తి ఉన్నంత సేపూ రాలేదు. ఈ మూగ స్థితిలో ఉండగా వచ్చిపడింది. ఎలా దీనిని పరిష్కరించుకోవడం? భగవాన్! ఈ సమస్య పరిష్కారమై, నా నైర్మల్యత రుజువయ్యేదాకా నా ప్రాణాలు నిలుపు. జన్మ జన్మలకూ తీరని ఋణగ్రస్తను చేసి నన్ను మనుపు. నాకు మాట్లాడే శక్తి నివ్వు.... ఆమె హృదయం తల్లడిల్లి పోతున్నది. సుదర్శనం హృదయం భగ్గున మండుతోంది. రఘుపతి ఎవరు? సుభద్ర మనస్సులో అతని స్థానం ఎలాంటిది? అతనికీ, ఆమెకూ సంబంధం ఏమిటి? ఈ ప్రశ్నలే అతని సంక్షోభానికి కారణాలు.

నిజానికి తనకు సుభద్ర గురించి ఏం తెలుసు? అని ప్రశ్నించుకున్నాడు సుదర్శనం. ముగ్ధ మోహన సౌందర్యంతో ప్రకాశించే సుభద్రను చూసిన మరుక్షణంలోనే తన హృదయపీఠంలో నిలుపుకున్నాడు. నిరామయమూ, నిస్తేజమూ అయిన తన గృహంలో తేజఃపుంజాలు విరజిమ్ముతుందని విశ్వసించాడు. ప్రేమామృతం పలుకరించే దిక్కులేక ఎడారిగా మారిన తన హృదయ క్షేత్రాన్ని సస్య శ్యామలం చేస్తుందని నమ్మాడు. ఆ విశ్వాసంతోనే కట్నం కానుకలను కోరకుండా ఆమెను స్వీకరించాడు. కాని ఆమె హృదయ మెలాంటిదో, అంతరి స్మృతు లేమిటో తనకు తెలీదు. తెలుసుకోవాలని అప్పుడే కాదు. ఆ తరువాతి నలభై ఏళ్ళ కాలంలో ఎన్నడూ ప్రయత్నించలేదు. అలాంటి అవకాశాన్ని సుభద్ర ఎప్పుడూ కలిగించలేదు. ఆమె చిరునవ్వు అలాంటిది. ఆమె కాంతివంతమైన విశాల నేత్రాలు అటువంటివి. ఆమె మాటలంత ప్రభావ పూరితాలు. ఆమె హృదయమంత ప్రేమమయం. మరి ఈ సంఘటన ఏమిటి? కనీసం ఆమె తల్లి దండ్రులు ఒకరి తరువాత ఒకరు రెణ్ణెల్ల తేడాలో గతించినప్పుడు కూడా ఆమె తనకు బంధువులున్నారనీ, వారికి కబురు చెయ్యాలనీ కోరలేదే! అక్కడికీ తనే అడిగాడు— "సుభద్రా! మీ బంధువు లెవరైనా ఉంటే చెప్పు.... పిలిపిస్తాను." అని. కాని ఆమె "లేరు" అని ఖండితంగా చెప్పింది. మరీ అజ్ఞాత వ్యక్తి రఘుపతి ఎవరు? ఎందుకు గద్గదిక స్వరంతో సుభద్ర అతన్ని కలవరిస్తోంది?

ఎందుకు? ఎందుకు? ఎందుకు?

సుభద్రకు మాట వస్తేగాని జవాబు దొరకదు.

"జగ్గూ! డాక్టరుకు కబురు పెట్టావా?" అనరిచాడు సుదర్శనం.

"తీసుకువచ్చాను నాన్నా!" అంటూ జగన్నాథం డాక్టరు వెనకే లోపలికి వచ్చాడు.

పది నిముషాలు సుభద్రమ్మను తీవ్రంగా పరీక్ష చేసి ఇంజక్షన్ యిచ్చాడు డాక్టర్ లక్ష్మీపతి.

"డాక్టర్! సుభద్రకీ ఆఖరి ఘడియల్లో మాట వచ్చితీరాలి." అన్నాడు సుదర్శనం.

"ఈ ఇంజక్షను అర్ధగంట లోపలే పని చేస్తుంది. పనిచేస్తే...." అని డాక్టరు లక్ష్మీపతి సగంలో ఆగిపోయాడు. సుదర్శనం గొంతు విని.

"చేసితీరాలి డాక్టర్! అందుకోసం నా సర్వస్వం ధారపోస్తాను" అన్నాడు సుదర్శనం! ఉద్రేకంతో!

"ఉద్రేకపడకండి. పరిస్థితి ఇందాకటి కంటే కొంత మారింది. చెప్పలేకుండా ఉన్నాను. పైన భగవంతుడున్నాడు. ఈ అర్ధగంటా నేను కూడా ఇక్కడే ఉంటాను. హాల్లో కూర్చుంటాను." అంటూ లక్ష్మీపతి లేచి హాల్లోకి వెళ్ళి కుర్చీలో కూచున్నాడు, దిగాలుగా తలో మూలా నిలబడి ఉన్న వ్యక్తులందర్నీ జాలిగా చూస్తూ.

జగన్నాథం మళ్ళీ వెళ్ళి వీధి అరుగుమీద నిలబడ్డాడు. అతనిలో క్షణక్షణానికీ ఆదుర్దా అధికమవుతోంది. తల్లి జీవించిఉండగా ప్రభాకరం వస్తాడా! వాణ్ణి చూడకపోతే తల్లి ఆత్మకు శాంతి లేదు.

సుభద్రమ్మ భర్త మొహంలోని తీవ్రతను చూడలేక కళ్ళు మూసుకుంది.

ఆమె మనస్సులో ఇప్పుడు రెండు రూపాలు. ఒకవైపు రఘుపతి! మరో వైపు ప్రభాకరం!

సుదర్శనం భార్యవైపు రెప్పలార్పకుండా చూస్తున్నాడు. ఆ వదనంలో అనాటి అమాయకత్వమే! అదే తేజస్సు. నిష్కళంకంగా మెరుస్తోంది.


బాధలోనూ, ఆనందంతో కళ తరగని ఆమె చిరునవ్వు గుర్తొచ్చింది అతనికి. ఈ ప్రేమైక మూర్తిపై తనలో ఏమిటీ అనుమానాలు? తనింత పతనమైపోతున్నాడేం? నలభై వసంతాలు ఆమె ఆరాధించిన తనేనా ఇలా వింత పంథాలో ఆలోచిస్తున్నాడు? అసలు రఘుపతికి సుభద్ర హృదయంలో ఉన్న స్థానం ఎలాంటిదో ఇదమిద్ధంగా తెలీకుండానే ఈ ఆలోచన లేమిటి తనకు? తనొట్టి మూర్ఖుడు. జీవితపు ఆఖరి ఘడియల్లో ఏదో కోరికను మనస్సులో ఉంచుకుని బాధపడుతున్న తన జీవిత సర్వస్వమైన సుభద్రపైనా తను అనుమానపడేది? ఈ క్షణంలో ఆమె ఆఖరి కోరికను—అదెలాంటిదైనా సరే - తీర్చి ఆమె ఆత్మకు శాంతి చేకూర్చవలసిన గురుతరమైన బాధ్యతను విస్మరించి దానవత్వంతో ఆలోచించే తనకు నిష్కృతి ఉంటుందా? ఈ ఆలోచన రాగానే సుదర్శనం హృదయం సుభద్రమీద అపారమైన సానుభూతితో నిండిపోయింది.

"సుభద్రా!" అన్నాడు సుదర్శనం ఆమె మంచానికి సమీపంగా వెళ్ళి నిలబడి.

సుభద్రమ్మ కళ్ళు విప్పి భర్తను చూసింది.

"సుభద్రా! నేను రాక్షసుణ్ణి! నీ మనసులోని కోరిక ఏమిటో విని తీర్చవలసిన బాధ్యత నాదే నన్న విషయం విస్మరించాను. నిన్ను కష్టపెడుతున్నాను. నన్ను క్షమించు. చెప్పు సుభద్రా! రఘుపతి ఎవరు? నీకోసం, నీ ఆత్మశాంతికోసం అతన్ని వెతికి తెస్తాను ...." అన్నాడు సుదర్శనం.

సుభద్రమ్మ మౌనంగా చూస్తూ ఉండిపోయింది.




'ఏమోయ్! మీ ఆవిడ, ఆఫీసునుంచి ఆలస్యంగా వెళ్తేనే ధుంపేస్తుందంటావుగదా... ఇప్పుడింత అలస్యంగావెళ్తే ఊరుకుంటుందా?...'
'ఏం చేస్తుంది? ఎలా చేస్తుంది! అసలు, తలుపే తియ్యదుగా!'

## పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలుపెరిగి, వ్రేళ్లపాతుకుపోయి పాదములు నేలపై పెట్టలేక రాళ్లు తగిలిన త్రుళ్లిపడు వారు పైపూతగావాడిన వ్రేళ్లతోసహా మాయంచేయ గల సంజీవి. వెల పోస్టుఖర్చులతో రు.5–50 న.పై.

కొక్కోకము చిత్రపటములు గలది. రు. 1–50
దాంపత్య రహస్యములు ... రు. 3–00
తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4–50
తెలుగు–ఆంగ్ల భాషాబోధిని రు. 5–00

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో.
3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1

## తామరకు లిచెన్సా

సుప్రసిద్ధమైన
జర్మన్ నివారిణి
ప్రతిచోటా డాక్టర్లు
సిఫారసు చేస్తారు:
ఈ క్రిందివాటికి నివారణకరము:
అమోఘము అగు శ్రేష్ఠనివారిణి

- పుళ్లు
- కాలివ్రేళ్ల మధ్యపాసిన పుళ్లు
- మడమపగుళ్లు
- దాకలి గజ్జి
- మొటిమలు ఇంక ఇతర చర్మరోగములు

అసలు జర్మన్ సూత్రాన్ని అనుసరించి
ఇండియాలో పేరిటే తయారు చేయబడును

ది డాలర్ కంపెనీ
337, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు-1
పెద్ద కెమిస్టులు అందరివద్ద లభించగలదు

(IDOL-1 TG)

గృహిణుల
పొదుపు
రక్షణనిధి
మదుపు

# అఖండజ్యోతి

"అమ్మా !" గుమ్మంలోంచి, బాధాపూరితమైన పిలుపు.

సుభద్రమ్మ తల త్రిప్పింది.

"బాబూ ! ప్రభా !" అని పెద్దగా పిలిచి చేతులు చాచింది.

ప్రభాకరం తల్లి గుండెమీద తలవాల్చి బావురు మన్నాడు.

"నువ్వు రావేమో అని .... తపించాన్రా నాన్నా!" అంటూ సుభద్రమ్మ అతని జుట్టులో వేళ్లు జొనిపి ప్రేమగా నిమిరి కన్నీరు కార్చింది. ఆ నీరు జారిపోగానే సుభద్రమ్మ దృష్టి గుమ్మంలోనే నిలబడ్డ మరో వ్యక్తిమీదికి వెళ్లింది. సుదర్శనం కూడా అతనివైపు చూశాడు. వయోవృద్ధుడు సుదర్శనంలాగే ! ఆజానుబాహువు. సుదర్శనం ప్రభాకరాన్ని చూసి "మీరు ...." అన్నాడు.

"బొంబాయిలో నేను పనిచేసే కంపెనీ ప్రొప్రయిటరు నన్నా ! నెల రోజులు ఆఫీసుకి సెలవు పెట్టాను. పని ఒత్తిడిగా ఉంటే శలవు అంత దేనికో అడిగేందుకు నా రూంకి వచ్చారు. అమ్మ ఫోటో చూసి 'నీవంటి మేధావంతుడైన కొడుకునుగన్న తల్లిని చివరి క్షణాల్లో నేనూ చూస్తానని' నాతో వచ్చారు. మీరు ....!" ప్రభాకరం ఆగిపోయాడు, తల్లి గొంతు విని.

"రఘుపతీ !" అన్నది సుభద్రమ్మ.

సుదర్శనం స్థాణువులా నిలచిపోయాడు.

గుమ్మంలో నిలబడి ఉన్న రఘుపతి గది మధ్యకు వచ్చి, "సుభద్రా ! నలభై ఏళ్ల తరువాత నిన్నిలాంటి స్థితిలో చూడవలసి రావడం నా దురదృష్టం. పాపాత్ముణ్ణి. నీలో ఏవేవో ఆశలు కలిగించి నిన్ను దక్కించుకోలేక పిరికివాడనై దేశాల పాలయ్యాను. ఇదీ ఒకందుకు మేలే సుభద్రా ! చూడు ! మేధావంతుడైన నీ కొడుకు నా వ్యాపారాన్ని ఎత్తు కెత్తుగా పెంచుతున్నాడు. ఈ దురదృష్టవంతుడు నీ జీవితంలో భాగం పంచుకోకపోవడమే మంచిదైంది. నువ్వన్నివిధాలా అదృష్టవంతురాలివి !" అన్నాడు గద్గదికంగా.

సుభద్రమ్మ భర్తవైపు చూసింది. అతనిలో ఏ భావమూ లేదు.

సుదర్శనం ఆమెకు మరింత సమీపంగా వెళ్లాడు.

"ఇతనే రఘుపతి ! మా మేనమామ కొడుకు. అతని కుటుంబానికీ, మా కుటుంబానికీ మధ్య విరోధం లేకముందు మేమిద్దరం పరస్పరం ఆశలు పెంచుకున్నాము. దైవం మరోలా తలచాడు. మేమా వూరు వదిలాం. అతని స్మృతులు మాసిపోకుండా బాధిస్తున్నా సహించాను. ఇదీ మా ఇరువురి అనుబంధం —" అంది సుభద్రమ్మ అతి కష్టంమీద.

సుదర్శనం చలించిపోయాడు.

"బాధపడుతున్నారా ! చూడండి ! దైవికంగా మీరు నన్ను స్వీకరించారు. పవిత్ర ప్రేమతో నా బాధలను మరిపింపజేశారు. స్వర్గం ఎక్కడో లేదనిపించారు. అయినా మీతో వెనుకటి నా గాథను చెప్పుకోలేని బలహీనురాలి నైనాను. మిమ్మల్ని మభ్యపెట్టినందుకు మన్నించండి. ఒకరకంగా ఇది నాకు కళంకమే ! ఈ కళంకాన్ని మీ క్షమతోనే క్షాళితం చేసుకొని ప్రశాంతిగా కన్ను మూస్తాను క్షమించరూ ! క్షమించానని అనలేరూ ?" అని సుభద్రమ్మ ఆగి ఆగి చెబుతున్న మాటలు సుదర్శనాన్ని బాధతో దహిస్తున్నాయి.

ఆ క్షణంలో సుదర్శనానికి భార్య హృదయం ఎంత లోతైనదో అర్థమైంది. ప్రతి వ్యక్తి జీవితంలోనూ ఇతరులకు చెప్పుకోలేని సంఘటన ఏదో ఉంటుంది. ఇది మానవజన్మ. అంత బాధను సుభద్రమ్మ ఎలా దాచుకుంది ? తనకు ఏలోటూ రానివ్వకుండా, ప్రేమించి, పూజించింది. నిజంగా సుభద్ర మానవాతీతురాలు. ఆమె తన జీవిత భాగస్వామిని కావడం నిజంగా పూర్వజన్మ సుకృతమే !

"సుభద్రా ! నేనో అల్పజీవిని ! నిన్ను క్షమించే అర్హత నాకు లేదు. నీవంటి మహోన్నత స్త్రీకి నన్ను భర్తనుచేసి ఆ ఆధిక్యతను అపాత్రదానంలా చేశాడు. నిన్ను అనుమానించిన నీచుణ్ణి !" అని వాపోయాడు సుదర్శనం.

"కాదు. నేను అల్పజీవిని. ప్రేమ అన్నా, జీవిత మన్నా విరక్తిచెందిన నాకు ప్రేమించడం నేర్పారు:" అంటూ సుభద్రమ్మ ఆయాసంతో ఆగిపోయింది.

"సుభద్రా !" అన్నాడు సుదర్శనం.

"మీరు అనుమతి ఇస్తే రఘుపతిలో ఒక్క ముక్క మాట్లాడతాను." అని జాలిగా ప్రాధేయ పడింది సుభద్రమ్మ.

"సుభద్రా ! ఇలాంటి ప్రశ్నలతో నన్ను బాధించటం న్యాయంకాదు." అన్నాడు సుదర్శనం ఏడుపును ఆపుకుంటూ.

"రఘుపతి ! వచ్చేటప్పుడు మీ ఆవిడనూ పిల్లలనూ తీసుకొస్తే చూసేదాన్నిగా !" అన్నది సుభద్రమ్మ.

"క్షమించు సుభద్రా ! నలభై ఏళ్లనాడు ఈ గుండెలో వెలిగించుకున్న జ్యోతి ఈ క్షణం వరకూ అఖండంగా వెలుగుతూనే ఉంది. ఇకముందూ అలాగే శాశ్వతంగా నిలిచిపోతుంది. మిణుగురులేవీ దానిని చేరలేకపోయాయి. ఏం చేసేది !" అన్నాడు రఘుపతి రుద్ధకంఠంతో.

మరుక్షణంలో "రఘుపతీ !" అంటూ అతని రెండు చేతులనూ పట్టుకుని తన మొహానికి చేర్చుకొని బావురుమన్నాడు, సుదర్శనం.

సుభద్రమ్మ పెదవులమీద మెరిసిన చిరునవ్వులో అంతులేని ఆత్మసంతృప్తి తొణికిసలాడింది.

అంతలో జగన్నాథం గబగబ లోపలికి వచ్చి "అమ్మా ! శకుంతలకు కొడుకు పుట్టాడే ! ఇప్పుడే టెలిగ్రాం వచ్చింది !" అన్నాడు.

సుభద్రమ్మ చిరునవ్వు మరింత కాంతివంతమైంది.

ఆమె రెండు చేతులూ ఎత్తి భర్తకు నమస్కరించింది. — శలవియ్యండన్నట్లు. ఆ ఉత్తరక్షణంలో ఆమె ప్రాణవాయువులు పంచభూతాలలో లీనమైపోయాయి.

ఆ ఉత్తమ ఇల్లాలి పెదవులమీది దరహాసం అఖండజ్యోతిలా వెలిగిపోతూనే ఉంది. ☆